క్లుప్తంగా

వజ్రకరూరు ఎస్‌ఐగా నాగస్వామి



ఉరవకొండ (వజ్రకరూర్): వజ్రకరూరు నూతన ఎస్‌ఐగా నాగస్వామి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. సత్యసాయి జిల్లాలో వీఆర్‌లో ఉన్న ఆయన బదిలీపై వజ్రకరూరుకు వచ్చారు. ఉరవకొండ రూరల్ సీఐ చిన్నగౌస్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు.

ఎస్‌ఐ జనార్దన్‌నాయుడు బాధ్యతల స్వీకరణ



ఉరవకొండ:అర్బన్ సర్కిల్ కార్యాలయంలో ఎస్‌ఐగా జనార్దన్ నాయుడు సోమవారం బాధ్యతల స్వీకరించారు. ఎన్నికల ముందు రామగిరి నుంచి అమరాపురం బదిలీ అయి వెళ్లిన ఆయన అర్బన్ ఎస్‌ఐగా బదిలీపై వచ్చారు.

కార్యకర్తకు పరామర్శ



పెద్ద మల్లప్పను పరామర్శిస్తున్న రంగయ్య

కుందుర్పి: ఎస్.మల్లాపురం గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ కార్యకర్త పెద్ద మల్లప్పను మాజీ ఎంపీ తలారి రంగయ్య సోమవారం పరామర్శించారు. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి బోయ తిప్పేస్వామి, ఎంపీపీ కమలమ్మ, జడ్పీటీసీ రాధా స్వామి, సర్పంచు విజయ్, నాయకులు బొమ్మలింగా, తిప్పేస్వామి, గుర్రం లింగప్ప తదితరులు పరామర్శించారు.

13 నుంచి సబ్సిడీ విత్తన వేరుశనగ పంపిణీ

కూడేరు: రబీ సీజన్‌లో బోరుబావుల కింద వేరుశనగ సాగు చేసే రైతులకు సబ్సిడీతో ఈనెల 13 నుంచి విత్తన వేరుశనగ పంపిణీ చేయనున్నట్లు ఏఓ విజయకుమార్ సోమవారం తెలిపారు. మండలానికి 600 క్వింటాళ్ల వేరుశనగను కేటాయించినట్లు తెలిపారు. 210 క్వింటాళ్ల వేరుశనగ సరఫరా అయ్యిందన్నారు. 40 శాతం సబ్సిడీతో 30 కేజీల బస్తాను రూ.1,728లతో ఇవ్వనున్నట్లు తెలిపారు. ఒక రైతుకు గరిష్టంగా మూడు బస్తాలు వరకు ఇస్తామన్నారు.

ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట



ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు చేయిస్తున్న మాజీ ఎంపీ తలారి రంగయ్య

శెట్టూరు: మండల కేంద్రంలోని నూతనంగా నిర్మించిన ఆంజనేయస్వామి ఆలయంలో విగ్రహ ప్రతిష్ట, ధ్వజస్తంభ ప్రతిష్ట, కలశ ప్రతిష్ట సోమవారం నిర్వహించారు. మాజీ ఎంపీ తలారి రంగయ్య ముఖ్య అతిథిలుగా హాజరయ్యారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోయ తిప్పేస్వామి, జెడ్పీటీసీ మంజునాథ, మాజీ మండల కన్వీనర్ సోమనాథ రెడ్డి, నాయకులు కేశవ రెడ్డి, శెట్టూరు తిప్పేస్వామి, ఎమ్మెస్ రాయుడు, హరినాథ రెడ్డి, వెంకటేశులు, వీరభద్రప్ప, రామాంజనేయులు, వీరాంజనేయులు, చెవుల కిష్టప్ప, రామకృష్ణ, శ్యామ్, మహాబలి, రాజశేఖర్ రెడ్డి, గోపి, నాగేంద్ర, ఆనంద, కిష్టప్ప, శ్రీనివాస్ రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు ఎర్రిస్వామి, గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ధ్వజస్తంభ ప్రతిష్ట



మృత్యుంజయ హోమాలు నిర్వహిస్తున్న దృశ్యం

బెళుగుప్ప: బెళుగుప్పలో వెలసిన వరసిద్ధి వినాయక ఆలయంలో నూతన ధ్వజస్తంభ ప్రతిష్ట ఉత్సవాల్లో భాగంగా సోమవారం వేద పండితుల ఆధ్వర్యంలో మహా గణపతి, మృత్యుంజయ హోమాలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.

భక్తిశ్రద్ధలతో కార్తీక పూజలు

కంబదూరు: మండల కేంద్రంలోని పురాతన ఆలయమైన కమల మల్లేశ్వరస్వామి ఆలయంలో సోమవారం కార్తీక మాసం పూజలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. మహిళలు దీపాలను వెలిగించి మొక్కులు చెల్లించుకున్నారు.

మార్మోగిన శివ నామస్మరణ

కూడేరు: కూడేరులోని శివపార్వతుల జోడు లింగాల సంగమేశ్వర స్వామి ఆలయంలో కార్తీక మాస రెండో సోమవారాన్ని పురస్కరించుకొని భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. ధ్వజ స్తంభం వద్ద దీపాలు వెలగించి మొక్కులు తీర్చుకున్నారు. అన్నదానం చేశారు

రాయదుర్గంటౌన్: పట్టణంలోని శివాలయాలు, మార్కండేయస్వామి ఆలయంలో కార్తీక రెండో సోమవారం పురస్కరించుకొని సోమ వంశీయుల ఆధ్వర్యంలో పూజలు చేశారు. అభిషేకాలు, అర్చనలు జరిపి సాయంత్రం కార్తీక దీపోత్సవం, పల్లకీ సేవతో మొక్కులు తీర్చుకున్నారు. పట్టణంలోని చన్నవీరస్వామి, నీలకంఠేశ్వరస్వామి ఆలయం, బసవేశ్వరస్వామి, వీరభద్రస్వామి, చంద్రమౌళేశ్వరస్వామి, బసవేశ్వరస్వామి, రేవణసిద్ధేశ్వరస్వామి ఆలయాల్లో కార్తీక దీపారధణ, పూజలు జరిగాయి.

కో'నీరు'న్నా..నిరుపయోగం

- ప్రసిద్ధిచెందిన పెన్నహోబిలంలో పూడికతో నిండిన కోనేర్లు
- నిర్వహణలోపంతో అపరిశుభ్రంగా ఉన్న వైనం
- వాడుకలోకి తేవాలని కోరుతున్న భక్తులు



పెద్ద ఎత్తున పూడిక చేరికతో రంగుమారిన నీటితో బుగ్గకోనేరు



పెన్నహోబిలంలో పిచ్చిమొక్కలు, ముళ్లకంపలతో పూర్తిగా మూసుకుపోయిన జంగమ కోనేరు



పూడికతో నిండిన నాలుగు స్తంభాల కోనేరు

ఉరవకొండ: జిల్లాలోనే ప్రసిద్ధి చెందిన పర్యాటక, పుణ్యక్షేత్రం పెన్నహోబిలంలో పురాతన కోనేర్లు నీరున్నా.. నిరుపయోగంగా మారాయి. నిర్వహణ లోపంతో కోనేర్లలో పూడికతో నిండిపోయాయి. గతంలో నిత్యం వందలాది మంది పర్యాటకులు ఆలయం కింది భాగంలో ఉన్న జలపాతాలతో పాటు కోనేరులోని స్వచ్ఛమైన నీటిని కూడా తాగేవారు. కోనేరులో స్నానామాచరించేవారు. ప్రస్తుతం కోనేరుల నిర్వహణ లోపం...ఆలయ అధికారుల నిర్లక్ష్యం వెరసి పూడికతో నిండిపోయాయని, వాడుకలోకి తేవాలని భక్తులు కోరుతున్నారు.

పెన్నహోబిలంలో ఉన్న లక్ష్మమ్మ కోనేరు, బుగ్గకోనేరు, జంగమప్ప కోనేరు, నాలుగు స్తంభాల కోనేరులు ఉన్నాయి. ఈ నాలుగు ఎంతో విశిష్టత కలిగిన పురాతన కోనేరులు. వీటిలో ఉన్న నీటినే భక్తులు తాగేవారు. ఆలయ అధికారుల నిర్లక్ష్యం వల్ల కోనేర్లు పూడికతో నిండి నిరుపయోగంగా ఉన్నాయి. లక్ష్మీనృసింహుడి బ్రహ్మోత్సవాల సందర్భంగా కోనేర్లను శుభ్రం చేయించాని చెప్పి, రూ.లక్షలు దుర్వినియోగం చేశారన్న ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి.

అధికారుల నిర్లక్ష్యం



గతంలో ఈఓగా పనిచేసిన కొందరు అధికారుల నిర్లక్ష్యం కారణంగా పెన్నహోబిలంలోని నాలుగు కోనేరులు నిరుపయోగంగా మారాయి. వైఎస్సార్‌సీపీ హయాంలో కోనేరులను శుభ్రపరిచి భక్తులు వినియోగించేలా కృషి చేశాం. ఈఓ నిర్లక్ష్యం కారణంగా ఇది సాధ్యపడలేదు.

– అశోక్‌కుమార్, ఆలయ మాజీ చైర్మన్, రాకెట్ల

కోనేరుల్లోని నీరు తాగేవారు



పెన్నహోబిలంలో ఉన్న కోనేరులు ఎంతో చరిత్ర కలిగి ఉన్నాయి. నాలుగు చెరువుల్లో ఒక్కటి కూడా వినియోగంలోకి లేకపోవడం భక్తులకు ఎంతో బాధ కలిగిస్తోంది. గతంలో కోనేరులో నీటినే తాగడానికి వినియోగించేవారు.

– బాబు, ముస్టూరు గ్రామం

వినియోగంలో తీసుకొస్తాం



పెన్నహోబిలంలో కోనేరులను శుభ్రం చేయించి, భక్తులు వాటిని వినియోగంచుకునేలా చర్యలు తీసుకుంటాం. కోనేరుల పునరుద్ధరణ కోసం ప్రభుత్వానికి నిధులు మంజూరు చేయాలని ప్రతిపాదనలు సిద్ధం చేస్తాం.

– సాకే రమేష్‌బాబు, ఆలయ నిర్వహణ అధికారి, పెన్నహోబిలం

వాల్మీకి మహర్షి అందరికీ ఆదర్శం



గంగవరం గ్రామంలో జరిగిన వాల్మీకి జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ



కరిడిపల్లిలో వాల్మీకి విగ్రహ ప్రతిష్టలో పాల్గొన్న మాజీ ఎంపీ తలారి రంగయ్య

- మాజీ ఎంపీ తలారి రంగయ్య

శెట్టూరు: వాల్మీకి మహర్షి జీవితం అందరికీ ఆదర్శమని మాజీ ఎంపీ తలారి రంగయ్య అన్నారు. సోమవారం మండలంలోని కరిడిపల్లి, అడవిగొల్లపల్లి గ్రామాల్లో వాల్మీకి విగ్రహ ప్రతిష్ట, జయంతి వేడుకల్లో మాజీ ఎంపీ రంగయ్య పాల్గొన్నారు. స్థానిక నాయకులు, ప్రజలతో కలిసి వాల్మీకి మహర్షి విగ్రహాలకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం రంగయ్య మాట్లాడుతూ వాల్మీకులు అన్ని రంగాల్లో రాణించాలని, పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పడంలో ముందుండాలన్నారు. ఆదర్శవంతమైన జీవితం ఉండేలా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి బోయ తిప్పేస్వామి, శెట్టూరు తిప్పేస్వామి, ఎమ్మెస్ రాయుడు, ఎంపీటీసీ నరసిహులు, కరిడిపల్లి నరసింహులు, శ్రీరాములు, లక్ష్మన్నమూర్తి, వీరేష్, బద్రి, గొల్లపల్లి గంగాధర, మల్లికార్జునప్ప, ఓబుళేసు, రామకృష్ణ గ్రామస్తులు పాల్గొన్నారు.

గంగవరంలో ఘనంగా వాల్మీకి జయంతి

బెళుగుప్ప: మండల పరిధిలోని గంగవరం గ్రామంలో ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు సోమవారం నిర్వహించారు. వాల్మీకి సంఘం నాయకులు, గ్రామస్తుల ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ హాజరయ్యారు. ఈసందర్భంగా వాల్మీకి మహర్షి చిత్రపటాన్ని గ్రామ వీధుల్లో ఊరేగించారు. అనంతరం వాల్మీకి విగ్రహానికి ఎంపీ పూలమాల వేశారు.

ఐక్యతగా హక్కులను సాధించుకుందాం

కంబదూరు: వాల్మీకులందరూ ఐక్యతగా హక్కులను సాధించుకుందామని సర్పంచ్, వాల్మీకి సంఘం నాయకుడు రాజగోపాల్ పిలుపు నిచ్చారు. సోమవారం మండలంలోని నూతిమడుగు గ్రామంలో వాల్మీకి జయంతి వేడుకలను నిర్వహించారు. వాల్మీకి మహర్షి చిత్రపటాన్ని, జ్యోతులు బోనాలతో ఊరేగింపుగా తీసుకెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో వాల్మీకి సంఘం నాయకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కురుబలు అన్ని రంగాల్లో రాణించాలి

- మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్



అంతరగంగలో మాట్లాడుతున్న మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్

కూడేరు: కురుబలు అన్ని రంగాల్లో రాణించాలని మాజీ ఎంపీ , వైఎస్సార్ సీపీ నేత గోరంట్ల మాధవ్ పిలుపునిచ్చారు. సోమవారం అంతరగంగలో కురుబ సంఘం ఆధ్వర్యంలో కనకదాసు జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్ ముఖ్య అతిథిగా హాజరై కనకదాసు చిత్ర పటానికి పూజలు చేయించారు. గోరంట్ల మాధవ్ మాట్లాడుతూ కురుబలంతా ఐకమత్యంతో ముందుకు సాగాలన్నారు. అనంతరం అన్నదానం చేశారు. సాయంత్రం కనకదాసు చిత్ర పటాన్ని గ్రామ పురవీధుల్లో ఊరేగించారు. కార్యక్రమంలో కురుబలు కిష్టప్ప, చంద్రశేఖర్, వెంకటేష్, రామయ్య, రామాంజనేయులు, పరమేష్, ఓబుళపతి, కురుబలు పాల్గొన్నారు.

అబుల్ కలాంను ఆదర్శంగా తీసుకుందాం



మౌలానా అబుల్ కలాం చిత్ర పటానికి నివాళి అర్పిస్తున్న నాయకులు



మాట్లాడుతున్న డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జయరామిరెడ్డి

కళ్యాణదుర్గం: మౌలానా అబుల్ కలాం ఆజాద్‌ను విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని ఎస్వీజీఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జయరామిరెడ్డి పేర్కొన్నారు. సోమవారం స్థానిక కళాశాలలో అబుల్ కలాం ఆజాద్ 136వ జయంతి వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ కె. రవిశంకర్, అధ్యాపకులు జ్యోత్స్న, మాసినేని సుధాకర్, గోపి, సౌకత్ అలీ ఖాన్, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

కళ్యాణదుర్గం రూరల్: స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలను సోమవారం నిర్వహించారు. పట్టణంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో కళ్యాణదుర్గం సమన్వయకర్త తలారి రంగయ్య, నాయకులు వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బోయ తిప్పేస్వామి, మున్సిపాల్ చైర్మన్ రాజ్‌కుమార్, వైస్ చైర్మన్ జయం ఫణి, పట్టణ కన్వీనర్ శ్రీనివాసులు, విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి షేక్షా, మున్సిపాల్ కోఆప్షన్ సభ్యులు అబ్జల్, నాయకులు తిరుమల వెంకటేశులు, బోరంపల్లి రామిరెడ్డి, బిక్కి హరి, ఎర్రంపల్లి కృష్ణమూర్తి, హబీబ్, పోగాకు హిబ్రహీం, మాజీ డిలర్ హిబ్రహిం, టప్పల్ బాబా, తదితరులు పాల్గొన్నారు.

ఉరవకొండ: ఉరవకొండలోని రాయలసీమ ముస్లిం మైనార్టీ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో మౌలానా అబుల్ కలాం అజాద్ జయంతి వేడుకలు సోమవారం నిర్వహించారు. ఆర్ఎంఎం వ్యవస్థాపక అధ్యక్షుడు అన్సార్ రహంతుల్లా, నియోజకవర్గ అధ్యక్షుడు జిలాన్, ఉపాధ్యక్షులు బాషా మాట్లాడారు. కార్యక్రమంలో ఆర్ఎంఎం నాయకులు రఫీ, ఎంపీ జిలాన్, ఖాదర్‌బాషా, ఇమ్రాన్, ఇర్ఫాన్, సలీం, ఎంపీటీసీ వన్నూర్‌సాబ్, దావూద్, సలాం, సాదిక్‌లు పాల్గొన్నారు.

జాతీయ సెపక్‌తక్రా పోటీలకు ఎంపిక



జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులతో మహేశ్వరీస్కూల్ హెచ్ఎం, పీడీలు

ఉరవకొండ: స్థానిక మహేశ్వరి ఇంగ్లిష్ మీడియం స్కూల్‌కు చెందిన విద్యార్థిని తేజ జాతీయ స్థాయి సెపక్‌తక్రా పోటీలకు ఎంపికైంది. సోమవారం కరస్పాడెంట్, హెచ్ఎం సునంద, పీడీ ఎర్రిస్వామి, పీఈటీ మోహన్ వివరాలు తెలియజేశారు. ఈనెల 9, 10 తేదీల్లో కర్నూలు జిల్లా బెలగల్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి అండర్–17 సెపక్‌తక్రా పోటీల్లో తమ పాఠశాలకు చెందిన తేజ, మోసెస్ అద్భుత ప్రతిభ చూపి విజేతలుగా నిలిచారన్నారు. ఇందులో తేజను జాతీయ స్థాయి అండర్–17 సెపక్‌తక్రా పోటీలకు సెలక్టర్లు ఎంపిక చేశారన్నారు. జాతీయ స్థాయి పోటీలు ఈనెల 26 నుంచి మణిపాల్‌లోని ఇప్పల్‌లో జరుగుతాయన్నారు.

పంచాయతీ అభివృద్ధి ప్రణాళికపై శిక్షణ

గుమ్మఘట్ట: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో 2024–25 సంవత్సరానికి గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికలపై శిక్షణ ఇస్తున్నట్లు ఎంపీడీఓ రామకృష్ణ సోమవారం తెలిపారు. 12 న అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు, స్వయం సహాయక సంఘాల వీఓల ప్రెసిడెంట్లకు, 13న సర్పంచులు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీ సభ్యుడు, ఎంపీపీ, కోఆప్షన్ సభ్యులకు శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు.

15 మంది బైండోవర్

బొమ్మనహాళ్: మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 15 మందిని తహసీల్దార్ మునివేలు ఎదుట బైండోవర్ చేసిన్నట్లు ఎస్‌ఐ నబీరసూల్ సోమవారం తెలిపారు. కర్ణాటక మద్యం అమ్మేవారు, నేరచరిత్ర కలిగిన వారు, మట్కా రాస్తున్న కొందరు, పేకాట ఆడుతున్న వారిని 15 మందిని తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేసిన్నట్లు తెలిపారు.

రేపు మెగా జాబ్‌మేళా

రాయదుర్గంటౌన్: పట్టణంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఈ నెల 13న మెగా జాబ్‌మేళా ఉంటుందని కళాశాల ప్రిన్సిపాల్ ఎం.శ్రీనివాసులు తెలిపారు. హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్, నవభారత్ ఫర్టిలైజర్స్, ఐఐఎఫ్ఎల్ తదితర ప్రముఖ కంపెనీలు వస్తున్నట్లు తెలిపారు. పదో తరగతి, ఇంటర్, డిగ్రీ పూర్తయిన అభ్యర్థులు ఉదయం 9 గంటలకు హాజరుకావాలన్నారు. వివరాలకు సెల్: 9182920381లో సంప్రదించాలన్నారు.

బ్రిడ్జి ఏర్పాటు చేయండి

విడపనకల్లు:గడేకల్లు–ఆర్‌కొట్టాల గ్రామాల మధ్య ఉన్న పెద్ద వంక బ్రిడ్జి ఏర్పాటు చేయాలని స్థానికులు తహసీల్దార్ సునీతబాయిని సోమవారం కోరారు. వెంటనే బ్రిడ్జి ఏర్పాటు చేయాలని వినతి పత్రం అందించారు.

కర్ణాటక మద్యం స్వాధీనం

కణేకల్లు: బొమ్మనహాళ్ మండలంలోని గోవిందవాడక్రాస్‌లో ఆదివారం రాత్రి ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ అన్నపూర్ణ, కణేకల్లు ఎక్సైజ్ సీఐ ఉమాబాయి ఆధ్వర్యంలో దాడులు నిర్వహించి కర్ణాటక మద్యం విక్రేత హుసేన్‌సాబ్ అనే వ్యక్తిని అరెస్ట్ చేశారు. అతని నుంచి 110 హైవార్డ్స్ మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు తెలిపారు.

రబీ టమాట పంటకు బీమా సౌకర్యం

కళ్యాణదుర్గం/బొమ్మనహాళ్: కళ్యాణదుర్గం, రాయదుర్గం వ్యవసాయ డివిజన్లో రబీ సీజన్‌లో టమాట పంట సాగు చేస్తున్న రైతులకు వాతావరణ బీమా సౌకర్యం కల్పిస్తున్నట్లు ఉద్యాన అధికారులు కృష్ణతేజ, మౌనిక సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. రబీలో బీమాపై సమస్యలుంటే అగ్రికల్చర్ ఇన్సూరెన్సు కంపెనీ జిల్లా మేనేజర్ కృష్ణ సాగర్ సెల్: 9912275799ను సంప్రదించాలన్నారు.

సంక్షిప్త సమాచారం

15న సత్కార మహాసభ



పోస్టర్లను విడుదల చేస్తున్న నాయకులు

రాయదుర్గంటౌన్: జిల్లాకేంద్రంలో ఈనెల 15న మాదిగ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో జరగనున్న 'సత్కార మహాసభ'ను జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ నాయకులు పిలుపునిచ్చారు. సోమవారం ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఈశ్వరమ్మ, జిల్లా అధ్యక్షుడు అక్కులప్పా, జిల్లా ఉపాధ్యక్షుడు బీటీపీ గోవిందు, నియోజకవర్గ అధ్యక్షుడు రాజు తదితరుల ఆధ్వర్యంలో స్థానిక ఆర్అండ్‌బీ అతిథి గృహం వద్ద పోస్టర్లను విడుదల చేశారు. కార్యక్రమంలో ఎంఆర్‌పీఎస్ నాయకులు బీటీపీ వన్నూరుస్వామి, చంద్ర, మర్రిస్వామి, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

శెట్టూరు: ఈనెల 15న జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న సత్కార సభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ ఉమ్మడి జిల్లాల ఉపాధ్యక్షుడు టైలర్ వన్నూరుస్వామి సోమవారం ఓ ప్రకటనలో పిలుపునిచ్చారు.

పేదలకు ఇంటి పట్టాలివ్వాలి

కూడేరు: ముద్దలాపురంలో ప్రభుత్వ భూమి సర్వే నంబర్ 149లో గుడిసెలు వేసుకుని నివాసం ఉంటున్న పేదలకు వెంటనే ఇంటి పట్టాలు ఇవ్వాలని అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) జిల్లా కోశాధికారి రాయుడు , పేదలు డిమాండ్ చేశారు. ఇంటి స్థల పట్టాలు కోసం సోమవారం కూడేరులోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో పేదలు ధర్నా చేపట్టారు. ఈ మేరకు డీటీ సూర్య ప్రతాప్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో సంఘం మండల కార్యదర్శులు సంజప్ప, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

బొమ్మనహాళ్: మండలంలోని ఉద్దేహాళ్ సమీపంలోని వేదావతి హగరి నది నుంచి ఆదివారం అర్ధరాత్రి ఇసుకను తరలిస్తుండగా ఆంధ్ర సరిహద్దు వద్ద పట్టుకున్నట్లు తెలిపారు. నేమకల్లుకు చెందిన దూదేకుల రాజు, కురుబ హనుమంతరెడ్డిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

వికసించిన బ్రహ్మకమలాలు

రాయదుర్గంటౌన్: పట్టణంలోని కోతిగుట్ట ఏరియాలో నివాసం ఉంటున్న రిటైర్డ్ ఆర్టీసీ డ్రైవర్ ఆనంద్‌రెడ్డి ఇంట్లో ఐదు బ్రహ్మకమలాలు విరబూసాయి. సోమవారం తెల్లవారు జామున బ్రహ్మకమలం మొక్కకు పూజలు చేశారు.

కూడేరులో 8 వినతులు

కూడేరు: స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఎనిమిది వినతులు అందినట్లు డీటీ సూర్యప్రతాప్ తెలిపారు. కార్యక్రమంలో ఏఓ విజయ కుమార్, చోళసముద్రం పశు వైద్యాధికారి శ్వేత, సీఎస్‌డీటీ లక్ష్మీదేవి మాత్రమే పాల్గొన్నారు. మిగిలిన శాఖల అధికారులు డుమ్మా కొట్టారు.

ఎనిమిది రోజుల పాటు ఏడు గంటలే త్రీఫేజ్

రాయదుర్గం: మండలంలోని 132 కేవీ ఉడేగోళం సబ్‌స్టేషన్‌లో ఉండే రెండు పవర్ ట్రాన్స్‌ఫార్మర్లలో ఒకటి మరమ్మతులు చేపట్టాల్సి ఉందని ఏఈ బాలచంద్ర తెలిపారు. ఈ నెల 12 నుంచి 20వ తేదీ వరకు ఎనిమిది రోజుల పాటు రాయదుర్గం, గుమ్మఘట్ట మండలాల్లోని 33/11 కేవీ సబ్‌స్టేషన్ల పరిధిలో వ్యవసాయ కనెక్షన్లకు ఏడు గంటలు మాత్రమే త్రీఫేజ్ ఇస్తున్నట్లు ప్రకటించారు. గృహాలు, వాణిజ్య సముదాయలకు యథావిధిగా 24 గంటల పాటు సింగిల్ ఫేజ్ ఇస్తామని తెలిపారు.

వ్యక్తికి తీవ్ర గాయాలు

రాయదుర్గంటౌన్: గుమ్మఘట్ట మండలం వీరాపురం వద్ద ద్విచక్ర వాహనం అదుపు తప్పి సూరజ్ అనే వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. మహారాష్ట్రలోని కొల్హాపూర్‌కు చెందిన సూరజ్..కుటుంబ సభ్యులతో కలిసి ఆయుర్వేదిక్ మందులు విక్రయించేందుకు రాయదుర్గానికి సోమవారం వచ్చాడు. మందులు విక్రయించేందుకు పూలకుంటకు వెళ్తుండగా వీరాపురం వద్ద బైక్ అదుపు తప్పి పడ్డాడు. సూరజ్ ఎడమకాలువ తీవ్రంగా దెబ్బతినడంతో మెరుగైన వైద్యం కోసం అనంతపురానికి తరలించారు.

శుభకార్యం



వైఎస్సార్‌సీపీ నేత కుమార్తె వివాహానికి హాజరైన పార్టీ జిల్లా అధ్యక్షుడు అనంత

కణేకల్లు: వైఎస్సార్‌సీపీ మండల నాయకులు పాటిల్ చెన్నకేశవరెడ్డి, వైస్ ఎంపీపీ పాటిల్ రాధమ్మ దంపతుల కుమార్తె రేష్మ, నితిన్ వివాహానికి పార్టీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే మెట్టు గోవిందరెడ్డి హాజరయ్యారు. సోమవారం బళ్లారిలోని క్లాసిక్ ఫంక్షన్ హాలులో వివాహం జరిగింది. నూతన వధూవరులను వారు ఆశీర్వదించారు. నాయకులు బి.ఎర్రిస్వామిరెడ్డితోపాటు జెడ్పీ సభ్యురాలు డి.పద్మావతి, మాజీ ఎంపీపీ ఆలేరి రాజగోపాల్ రెడ్డి, జెడ్పీ మాజీ సభ్యులు పాటిల్ నాగిరెడ్డి, రాయదుర్గం మార్కెట్‌యార్డు మాజీ చైర్‌పర్సన్ ఉషారాణి, నాయకులు కోకుర్తి జయరామిరెడ్డి, ఆర్కే బద్రీ, పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు పైనేటి తిమ్మప్పచౌదరి, మారెంపల్లి మారెన్న, చంద్ర మోహన్‌రెడ్డి హాజరయ్యారు.

బ్రహ్మసముద్రంలో..



రిసెప్షన్‌లో పాల్గొన్న మాజీ ఎంపీ తలారి రంగయ్య, నాయకులు

బ్రహ్మసముద్రం : వేపులపర్తి పంచాయతీలోని గోవిందయ్య దొడ్డిలో సోమవారం జరిగిన వైఎస్సార్‌సీపీ నాయకుడు తిమ్మప్ప కుమారుడు వివాహ రిసెప్షన్‌కు మాజీ ఎంపీ తలారి రంగయ్య హాజరయ్యారు. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి బోయ తిప్పేస్వామి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో ఎంపీపీ కంబం చంద్రశేకర్‌రెడ్డి , మండల కన్వీనర్ బసవరాజు, సీనియర్ నాయకులు గంగాధరప్ప, చెలిమేపల్లి ఆంజనేయులు, ఎంపీటీసీ బుసప్ప, మాజీ ఎంపీటీసీ లోకేష్ , మాజీ సర్పంచ్ నరసింహులు , పాలబండ్ల చంద్రశేఖర్‌రెడ్డి, ఎర్రంపల్లి కృష్ణమూర్తి, బిక్కిహరి, అంజి, రంగయ్య , సంజీవ, మహలింగ , తదితరులు పాల్గొన్నారు.

ఉపయోగంలేని బడ్జెట్

రాయదుర్గంటౌన్: ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో విద్యారంగానికి కేటాయించిన 9.8 శాతం నిధులు ఏమాత్రం ఉపయోగపడవని యూటీఎఫ్ నాయకులు అన్నారు. సోమవారం యూటీఎఫ్ జిల్లా కార్యదర్శులు హనుమంతరెడ్డి, రవికుమార్, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు వెంకటరామిరెడ్డి, మండల అధ్యక్షుడు రామాంజనేయులు, గుమ్మఘట్ట ప్రధాన కార్యదర్శి భీమనపల్లి నాగరాజు, కోశాధికారి శ్రీనివాసులు, మురళి ఓ ప్రకటన విడుదల చేశారు. గత బడ్జెట్‌తో పోలిస్తే చాలా నిరాశ పరిచిందని అన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల తనిఖీ

శెట్టూరు: మండలంలోని బుడ్డయ్యదొడ్డి, గంటయ్యదొడ్డి, పర్లచేడు, వడ్డిపాళ్యం, పెరుగుపాళ్యం అంగన్‌వాడీ కేంద్రాల్లో సీడీపీఓ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం చిన్నారుల తల్లిదండ్రులతో ఆమె మాట్లాడారు. పౌష్టికాహారంపై అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు కుముద, తిప్పమ్మ, శకుంతలమ్మ, వన్నూరక్క, సావిత్రమ్మ పాల్గొన్నారు.

సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

గుమ్మఘట్ట: ఆలయాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఎస్‌ఐ ఈశ్వరయ్య తెలిపారు. మండలంలోని బీటీపీ, తాళ్లకెర గ్రామస్తులతో ఆయన మాట్లాడారు. నేరాలు, ప్రమాదాలు జరిగినప్పుడు త్వరగా కేసులు పరిష్కరించొచ్చన్నారు.